# యంత్రాలు

## అల్లం రాజయ్య

"ఖోమ్...." కుక్క ఏడుపులా సైరన్ చాలాసేపు కూసింది. అంట్ల గిన్నెలు తోముతున్న రాధమ్మ "మొద్దు ముండా కొడుకింకాలేసినట్టులేదు" అని మనుసులో అనుకోవాల్సిన మాట పైకేఅనేసి ఆ చుట్టుపక్కలు ఎవరన్నా ఉన్నారేమోనని చూసింది. గుడిసె చూరుకింద కాళ్ళుబారజాపి ఆవులిస్తూ నెత్తిగోక్కుంటున్న కొడుకు-అతనిపక్క కర్రి పుల్లల మీదికంటా వంగి కడుపులోని పేగులు బయటకొచ్చేలాగా మండనిపొయ్యిని ఊదుతున్న బిడ్డ కనిపించారు.

"నారీ! మీ అయ్యను లేపుపోర సీటయ్యింది." కొడుకు నుద్దేశించి చెప్పింది.

"నీయవ్వ లేపుతె తన్నత్తడు, నేనులేపపో" కొడుకు పండ్లుగిలకరించి గోకుడులో లీనమైపోయాడు.

"నారిగాడు సత్తడట-నువ్వన్న లేపుపోయేపోరి!" అసహనంగాఅన్నది తల్లి.

"మా య్యంటుకోకపోతె నన్నే తిడ్త వ్! పోరాదుర...." పిల్ల గుప్పునలేచిన పొగకు కండ్లు మండుతుండగా అరిచింది.

"కొడుకును గొంటబాయి గోదాల్లేసిండ్లు-బిడ్డ బీడీల[1] జోయింది. అవుతల సీటిచ్చినా తెలివత లేదుగద, ఎట్లత్తది. తాగింది సర్కారు సారాయె-అప్పులోల్లు యింటిసుట్టుదిర్గి పెండ్లమాలు దిట్టినా సొయెక్కడిది. మారే ఈ సంసారం ఈద వశంగాదు. ఊబిల దిగి పెద్దల దల్గినట్టున్నది బతుకు. ఉన్నూరు తగిలి పేలాలేరుక బుక్కినట్టయ్యేబతుకని-గుడిసె మీద దెబ్బగొట్టి ఉన్న కొంద్ర ప్యుకొని గిడికత్తె గిడగిబతుకు" గొనుక్కుంటూ మసి చేతులతోనే రాధమ్మ గుడిసెలోపలికి జొరబడపోయింది. నుదురుకు చూరు కొట్టుకొని బురబుర పొంగింది.

"గుడిసెకగ్గిదల్గి తలలు బలుగ్గొట్టిట్టున్నది." అనుకుంటూనే లోపలికినడిచింది.

గుడిసెలోపలంతా చీకటిచీకటిగా, చెమ్మగాఉన్నది. గుడిసెకప్పు చిల్లుల్లోనుంచి ఎండపొడ గొట్టాల్లాగా దిగకపోతే లోపలేమున్నదో కనుక్కోవడం కష్టం. కాల్లు నిలబొడిసి తేరిపారచూస్తేకాని మొగుడు కనిపించలేదు.

కుక్కి మంచంలో బొక్కబోర్ల పండుకొని సన్నగా గురకపెడుతున్నాడు కనకయ్య, అతని చెంపలమీదికంటా చొల్లుకారి ఎండిపోయున్నది.

"మన్నపోతు తీర్గ ఎట్ల గుర్రుకొడుతండోసూడు. రాత్రింతేమొ లెల్లెపాటలు పాడుకుంట ఏదుమ్ములోన్నపొర్లి తెల్లారంగ మారాజు నిదుర....ఏమయ్యా....లే..లే మిండెడు బిలుత్తండు సీటయ్యింది," రాధమ్మ పుల్లల్లాంటి చేతులతో భర్తను అటీటూ కదిపింది,

కనకయ్య ఇటునుండి అటు ఒత్తిగిలి మళ్ళీ గురకకు తయారయ్యాడు.

"నిన్నే సీటయ్యింది....సీటీ"[2] చెవిదగ్గర నోరుబెట్టి బిగ్గరగా పిలిచింది.

"ఏందెహె ఆయిలు అయిపోయిన ఇంజన్తీర్గ...." కనకయ్య మంచం కిటకిటలాడగాలేచి కూర్చుండిఆవులించిండు మొదట ఆనికి చీకటితప్ప మరేమీ కన్పించలేదు. ఆతరువాత నల్లగా, నరాలుతేలి మాసిన గుడ్డలు చుట్టుకొని చింపిరి తలతో భార్య కనిపించింది. లేవబోయాడు. కండ్లు, తలా తిరుగుతున్నాయి, కాల్లుపట్టేసినయ్.

"సుట్టదాగేదాన్నిదీత్తె పావాను నమిలేది దొరికినట్టయ్యిందిబతుకు" రాధమ్మ గొనుగుతూనే గుడిసె బయటకు నడిచింది.

"ఛత్తెరి గత్తరిముండ-తాతలనాడు బోయిన భూమిని మర్సిపోదుగదా! పదేండ్లబట్టి పొద్దున్నే భాగోతం." కనకయ్య తలవిదిలించి, చేతులుఝాడించి లేచినిలబడినాడు.

"నారిగ ఏడసత్తివిరా! సీటయ్యినాదిరా!" ముఖమంతా చికాకుగా మార్చుకోని అరిచిండు.

"మొరిగిందే నాయిన." నారాయణ అంతకంటె అసహనంగా గుడిసె చూరుకిందినుండే ...చెప్పాడు-

కనకయ్య ఉలిక్కిపడి ఎవరో తరుముతున్నట్లుగా ఆదరబాదరగా గుడిసెలోనుండి రాబోయి ఏదోపాత్రను తన్నేసిండు. పాత్ర బొకబొక్లాడింది. గుడిసెచూరు నెత్తి మీద తన్నింది. "గుడిసవ్వన్ కుక్కల్....నాగవ్వ ఇరిసి పొయిలబెట్టు బంచత్ ఏమనుకుంటందో...." చూరుకేసి కోపంగాచూస్తూ బయటకొచ్చాడు.

"మీఅయ్య బంగుళ గట్టిత్తడట బిడ్డా! నాగామనకేం పరువ"[3] తల్లి సాగిదీసింది.

"లంజకొడుక తీరిపారి కూసున్నవేందిరో పనికిబోవుర" కొడుకు మీదికురికిండు.

"నిన్న మోగాలుమీద సుత్తెబడ్డది. ఎట్లుచ్చిందో సూడు...." నారాయణ పిడుకలా ఉబ్బిన మోగాలు చూయించాడు.

"పొడునోం. నోరుపడన్నబోదు. తెల్లారిలేత్తె లంజ" రాధమ్మ గిలేటు తట్టిని కోపంగా గీకసాగింది.

"దొరకొడుకంట పటరాదు....నీల్లేయె....నీల్లు....రండ నీల్లుదే ..." అన్నాడు కనకయ్య చిరుబొరులాడుతూ....

పిల్ల బెదురుగా ఉరికి బొక్కిగిలేబు చెంబులో నీల్లు తెచ్చియిచ్చింది కనకయ్య గుర్రంమూతి మడిమెల పొడా లెగరేసుకుంటూ గుడిసెలుదాటి, ఘీంకరిస్తున్న పందులను తప్పుకొని తంగేడు చెట్లకేసి నడిచాడు.

మరి కాసేపటికి తంగేడుపుల్ల నములుతూనే ఊరి కొచ్చాడు. నీల్ల కుండల దగ్గర వంగిచూసిండు ఏకుండలో నీల్ల చుక్కన్నాలేదు....దగ్గరలో రాధమ్మ కనిపించలేదు. నాగలక్ష్మి భయపడుతూనే "సీకట్లనే నల్లదగ్గెర కుండలు బెట్టచ్చినమే-అంతచ్చిందేమొ పట్టుకరానుబోయింది."

"వీనమ్మల కుక్కలెత్తుకపోను. ఇంకో నల్లన్న[3] బెట్టరు. ఆడెవడో పాట గట్టినట్టు–పాయికొండ్ల నల్ల దొరకు, బాతురుంల నల్ల దొరకు,వానవ్వల...." తిడుతూ కాలుగాలిన పిల్లిలా గుడిసెముందు,పచారుచేస్తూ నిక్కినిక్కిచూడసాగిండు

అప్పుడే దుమ్ము, ఆయిల్, గ్రీసు, మసి మరకం గుడ్డలేసుకొని; ఇత్తడి, గిలేటు టిపిన్క్యారియర్లూపుకుంటూ కార్మికులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

"మస్తరు[4] బోద్ది....మస్తరు బోతెమస్నేగతి....నాగ నువ్వురుకు....నీల్లుసుత కరువేగదా!" అన్నాడు కనకయ్య....

ఇంతలోనే ఎగపోస్తూ "లంజ ఒక్కతిన్న సందియ్యదు గదా?" తిడుతూ రాధమ్మ ముఖం మాడ్చుకొని భుజంమీద నీల్ల కడువెత్తుకొని వచ్చేసింది.

కనకయ్య భుజంమీది కుండందుకొని నోట్లె నీల్లుబోసి "ఆకుతూ....ఆకుతూ" అని రెండుసార్లు ఊంచి ముఖంమీద ఇన్ని నీల్లు బోసుకున్నాడు.

గుడిసెలో జొరబడి గబగబ బట్టలేసుకున్నాడు.

"ఛాయే...." కేకబెట్టాడు....

పొయ్యిముందు సర్వశక్తులు ఉడిగిపోయినట్లు ఢీలా పడి కూర్చున్న రాధమ్మ "ఛాయలేదు చట్టుబండలులేవు. పాలోనికి రెన్నెల్ల బాకి–టిపిసెట్లపంపన్నని నేనేడుత్తంటె" అన్నది.

"ఛత్తెరి నిన్ను గత్తరెత్తుకపోను. ఎప్పుడు నోరిప్పినా....లేదు." కనకయ్య గుండీలు సదురుకుంటూనే బయటకొచ్చాడు.

"నువ్వు తెచ్చిపెడ్తె నేను తినికండలుబెట్టిన."

"నీతల్లి! డ్యూటీకిబోంగ గులుగకే అంటేవినవ్...."

"అంత మంచిగుంటె ఆడికెందుకంటది?"

"గత్తరిముండ ....గత్తరిముండ ."

సైరన్ ఈసారి కుక్క మొరిగినట్లుగా కూసింది.

"సెప్పులేయే... సెప్పులు..." గుడిసంతా కలియ దిరిగాడు, చీకట్లో ఏదీకనిపించక చాటనుతన్నాడు. మంచానికి మోకాలు కొట్టుకున్నాడు. "అన్నన్న. ఒసిలంజకాన ఏడసత్తివే...."

రాధమ్మలేచి చెప్పులు చూసి ముందుపడేసింది.

"అప్పుడే ఇత్తెగిదా...." రాధమ్మను తన్నుకుంటూనే గుడిసె బయటకొచ్చాడు. తలతిరుగుతోంది. బయట ఎవరూ కన్పించలేదు మూలమలుపు దగ్గర ఎవడో అలగిగుండీలు పెట్టుకుంటూనేపరుగెత్తుతున్నాడు. కనకయ్య అదరబాదర ఒంటెలాగా కాళ్ళెగరేస్తూ, ఎగపోస్తూ ఫ్యాక్టరీకేసి నడువ సాగిండు.

కొంతదూరం నడిచిన తరువాత ఏదో గుర్తొంచ్చింది. "వీనవ్వ .. తొవ్వలో ఇల్లు ." పక్క సందులోనుండి షావుకారు దుకాణం చుట్టేసి ఫ్యాక్టరీ మేన్‌గేటు దగ్గంతేలాడు.

అప్పటికే కార్మికులంతా కార్డ్సుపంచ్‌చేసి లోపలికి వెళ్ళిపోయారు. కనకయ్యలాగే వెనుకబడిపోయిన ముసలి కమ్మరొకడు–అవుళిస్తూ జిడ్డు ముఖం మిషనిస్టు టైంకీపర్‌ను బతిమిలాడుతున్నారు. కనకయ్య వాళ్ళిద్దరి వెనుక నిలబడి పోయాడు.

అంతలోనే బూట్ల టకటక విన్పించింది. సన్నగా, గడకర్రలాగా, చతికిన దవడలు, నెత్తిమీద ముసలిటోపి, కోసుముక్కు, లొట్టకళ్ళుగల ఇంజెనీరు వచ్చాడు.

"ఈడియట్స్....ఇంతలేటా?" ఇంజెనీరు కసురుకున్నాడు.

"ముసులోన్నిగాదుసార్.." ముసలికమ్మరిగొనిగిండు

"టైంకట్‌చేసి కార్డ్సుయివ్వు...." ఇంజెనీరు వెళ్ళిపోయాడు.

కనకయ్య కార్డు పంచ్‌చేసి [4]లోవర్‌ఖానా లోనికి ప్రవేశించేసరికి అప్పుడే కొన్ని మిషన్లు తిరుగుతున్నాయి. కుర్ర హెల్పరొకడు పండ్లు బిగపట్టి ఇనుపముక్కమీద అదే పనిగా బాదుతున్నాడు. మరికొందరు మిషన్లు తుడుస్తున్నారు.

ముసలి కమ్మరివాడు పాతగొడుగు పారేసి కాళ్ళు బారజాపి కూలబడిపోయి "కనకయ్యా! పొయ్యంటుబెట్టు–మిల్లు పట్టీలు గొట్టాలె" అన్నాడు ఒగరుస్తూ ...

కనకయ్య పొయ్యి అంటించి ఇనుపముక్కలు కాకదీసి కారుతో హామర్‌మిషన్ దగ్గరికి తీసుకొచ్చాడు. కమ్మరివాడులేచి హామర్‌మిషన్ స్టార్టుచేశాడు....గుప్కీ,గుప్కీగుద్దులు ఇనుము కారుగుతోంది, సాగుతోంది....వివిధరూపాలు తీసుకుంటోంది.

కనకయ్య నిలువెల్లా చెమట కారుతోంది. ముఖం కమిలిపోయింది. మిషన్ ఆపి కమ్మరివాడు గసకొడుతూ కూలబడిపోయాడు.

"కనకరాజుగ నువ్వెప్పుడో హామర్ మిషన్ మీదనే సత్తవ్ కొడుక...." వెల్డర్‌నర్సయ్య అన్నాడు .

కనకరాజునే కమ్మరివాడు కళ్ళు పులపొడిసి "సత్తె పీడేపోతది....మిషన్‌మీద సత్తె [5]ఫాయిదేగద... "

"ఎందుకురా ముసులోడ కక్కుర్తి రెండుసార్లు [6]ఉమర్‌కమ్ సర్‌పికెట్లు దెత్తివి. కాలుమీద కాలేసుకొని దినచ్చు...."

"తిననియ్యద్దు... " కనకయ్య.

"ఎవలుబే .. ఆని పడుసు పెండ్లానికి అనిమీద ఎంత పేర్మనుకున్నవ్ .. నాకొడుక్కు రోజూ పావుకిలో మటన్.... అంగేసి, లాగేసి గుండీలుబెట్టి సాగదోల్తది...." మొండయ్య అనే ఇంకో కమ్మరివాడు.

"గట్ల [7]కూరాకు బెడ్తెనే ఇంజన్ నడుత్తది. బాతు బంగారు గుడ్లు బెట్టాలంటె నానికి మేతబెట్టాలే" కనకయ్య.

తనకిమాటలేవి పట్టనట్టు కనకరాజు ఇంకా గస కొడుతూనేఉన్నాడు.

"అగో మొగడత్తండు కొడుకా? లే....లే" కనకయ్య బారుదీసుకొని పొయ్యిముందు కురికిండు.

ఎక్కడి దొంగలక్కడేగప్‌చుప్. మిషన్లు రొదపెడుతున్నాయి. సుత్తెలు ఇనుముమీద దెబ్బమీదదెబ్బ వేస్తు

న్నాయి. కొలిములు మండుతున్నాయి.

ఇంజనీరు ఉరుకులు,పరుగులమీదొచ్చాడు. కూర్చున్న కనకరాజు లేవలేకపోయాడు.

"ఐవిల్ డిస్‌మిస్‌యూ.... (నేను నిన్ను తీసేస్త)....పనిదొంగలు బాష్టర్డ్స్ ..." ఇంజనీరు తిడుతున్నాడు.

"మీరు డిస్‌మిస్ జేత్తె నేను ఉరిబెట్టుకోవాలెసార్...." కనకరాజు హామర్ మిషన్‌స్టార్టుచేస్తూ గొనిగాడు.

"క్విక్....మిల్లాగిపోయింది. మేనేజర్ ప్రొడక్షనో ప్రొడక్షనని అరుస్తున్నాడు. నువ్వు చస్తె ఇంకొకడొస్తాడు. వర్కు కంపనీ వాంట్‌వర్కు, ఆపట్టీలన్నీ పూర్తిచేసి ...కనకయ్యా మిల్లుకు తీసుకరా....నేనక్కడేఉంటా" అర్ధగంటలో కావాలి...." ఇంజనీరు ఎట్లావచ్చినవాడు అట్లావెళ్ళిపోయాడు.

"నాసంపాదనమీద బతికే పెండ్లానికే ఇంకొకడస్తడు. గీమిషన్‌కేంది?" ముసలికమ్మరివాడు హామర్ మిషన్‌కు చెప్పుతున్నట్టుగా అన్నాడు....ఎందుకో బండ పెదిమలు కంపిస్తున్నాయి. నుసురు ముడుచుకపోయింది.

"నానెత్తురు, మాసం, కట్టం, సుఖం దీనవ్వను గాడ్దులెత్తుకపోను గిదేతిన్నది ..." మిషన్ను కసిగా తిట్టాడు.

మరో అరగంటలో కాలుతున్న ఇనుప ముక్కలెత్తుకొని కనకయ్య మిల్లుకేసి నడిచాడు.

ఫ్యాక్టరీ గొట్టాల్లోనుండి దుమ్ము చిమ్ముతోంది, అసహ్యంగా, మురికిగా, చెట్లమీద, కళ్ళల్లో, ముక్కుల్లో, జుట్టులో అంతటా దుమ్ము పేరుకుపోతోంది. యంత్రాలు రొదపెడుతూ తిరుగుతున్నాయి. యంత్రాల చప్పుడు చెవి గూబలుప్పగుల గొట్టేవిధంగా ఉన్నది.

కనకయ్య తడుముకుంటూనే మిల్లు దగ్గరికి నడిచాడు.

సైలో అటెండర్ రాములు బస్కీలు తీస్తున్నాడు. అతని కళ్ళు వికృతంగా ఉన్నాయి. మనిషి దుమ్మునిండి దుమ్ము మనిషిలా చిత్రంగాఉన్నాడు. సైలో నుండి దుమ్ము బుసబుస పొంగుతూనేఉన్నది.

"ఏమోయి రాములు బావాయాల్లగానేల్ల గోపాలం బాడినట్టు కసరత్తు చేత్తన్నవేంది?" కనకయ్య ఇనుప కమ్మీలు కిందబెట్టి నవ్వుతూ అడిగాడు.

రాములు అగకుండా బస్కీలు తీస్తూనే ఉన్నాడు.... శ్వాసఆడక అతని ఎదురు రొమ్ము ఎగెరెగిరి పడుతోంది. అయిదు నిముషాలకు తేరుకొని "కసరత్తుగాదు–ఊపిరాడ్డం లేదు." అన్నాడు.

"మొన్న పట్నం దవాఖానాకుపోయొత్తివిగదా?"

"మాపొయిన–కడుపుల దుమ్ము సాకురు బట్టిందన్నడు కోసిగికేసిండు–దుమ్ము కగ్గితల్గనాసెత్తంత తినేసింది, ఒరే కనకయ్య నావొంట్లె నెత్తురు ఇగిరిపోయిందిరా....దుమ్ము నిండిపోయింది" అన్నాడు.

షాంపులు కొసమొచ్చిన టెస్టర్ చంద్రం ఎందుకో చలనంలేకుండా నిలబడిపోయితనకుతానేచెప్పుకుంటున్నట్లుగా వెలుగు రాసిన గొంతుకతో "దుమ్ము....బతుకులో, మెదట్లో నెత్తురులో, కళ్ళల్లో అంతటా దుమ్మే, ఈదుమ్ము బతుకంతా కమ్మేసినా కళ్ళునులుపుకుంటూ అదే దుమ్ములో తారట్లాడుతాం....రాత్రిళ్ళు ఇళ్ళదగ్గర భార్యలను, పిల్లలను

## సామాజిక వాద కథనశిల్పి చాసో

(30వ పేజీ తరువాయి)

సృజనాత్మక రచయితకు వస్తువును ముడిపదార్థంగా అందించేది సమాజమైతే, అభివ్యక్తి మార్గాన్ని నిర్ధరించే ముడిపదార్థం భాష! వేలాది సంవత్సరాల మానవ సమాజ పరిణామంలో మానవజాతి సాధించిన విజయాలు-భాష, అక్షరాలు, పదజాలమున్నూ, సామాజిక వాద రచయితకు ఏ శైలి ఉత్తమం అనేది నిర్ణయించే మార్గదర్శక సూత్రాలనేవి ఎక్కడావుండవు. తీసుకున్నర్గ వస్తువును ఓజస్వంతంగా ఆవిష్కరించగలిగితే ఉత్తమ భాషాశైలిగా నిర్ధరింపబడుతుంది. సమాజంలాగే భాష కూడా విశాలమైనదీ, నిరవధికమైనదీను. రచయిత తన దర్శనకు లొంగిన సామాజికభాగాన్ని సన్నివేశాన్ని యితివృత్తంగా నిర్ణయించుకొన్నట్లే తన అభివ్యక్తికి వాహనమైన భాషాశైలిని సంతరించుకుంటాడు. ఒకరచన పూర్తిఅయినతర్వాతనే ఒక రచయిత భాషగురించి చర్చించుకోగలగడం యిందువల్లనే.

ఆ దృష్టితో చూస్తే చాసోది చక్కని తెలుగు అంటేనే చిక్కని నుడికారంతో గూడిన తెలుగు, అందాలూరించే తెలుగు రాయగలిగే కొద్దిమంది కథకులలో చాసో ఒకరు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, మల్లాది రామకృష్ణశాస్త్రి, ప్రభృతులు గొప్ప నుడికారం రాసిన వారే. కాని వారి తెలుగుభాష ప్రాంతీయ పరిమితంకాదని ఎవరూ చెప్పలేరు. అలాగే చాసో భాషకూడా విజయనగర ప్రాంతపు మధ్యతరగతుల, వ్యవసాయక వృత్తిలోని క్రింది తరగతుల వాడుకభాషనుంచి ఉత్పత్తయినదే.

కొందరు బుద్ధిపూర్వకంగా ముద్రవేసినట్లు చాసో "విరమించిన రచయిత" కాదు. లబ్బెడు కాగితాలూ పేనాముందువేసుకుని కేవలం భుజబలంతో రాసిందేగాస అచ్చోసిన రచయిత కాకపోవచ్చు. చాసో శిల్ప ప్రధాన రచయిత. అలాంటివారు విరివిని పెంచడం సాధ్యంకాదు. ప్రతి కథకీ పుగిని చూసుకోవడమే వీరికి ప్రధానధ్యేయం! అందువల్లనే చాసో ద్రవ్యాత్మక రచయితగాకాక, గుణాత్మక రచయితగా మనకు మిగిలేరు !

చాసో కథాంతాలు మిరుమిట్లు గొలుపుతూ వుంటాయి. చాసో వాడిన పదాలు, పదబంధాలూ చదువరి మనసులోనిలచి గింగిర్లెత్తిస్తాయి. అవి జనవ్యవహారం నుంచి నేరుగావచ్చినాలడంవల్లనే సజీవంగా తళతళలాడుతుంటాయి. తనివితో చూడ్డం, సంత మెరుగు పెట్టడం, లాభం గూబల్లోకి రావడం, వంటివి వీరగలిగితే ఎన్నో! ఇటీవల ఆ పనిని మిత్రుడు అత్తలూరి నరసింహారావు చేసనట్లు వింటున్నాం. ముదావహమే ! ★

వొదిలి–ఆఖరి నెత్తురు బొట్టుదాకా ఈదుమ్ములో ఇంకించి, డబ్బు సృష్టించి ఎక్కడో దుమ్ము కనిపించకుండా ఏర్ కండిషన్ గదులల్లో కూర్చున్నవాళ్ళ కాళ్ళదగ్గరపోస్తాం.... ఈదుమ్ము నిండిన బతుకే ఎంతో పవిత్రమైనదిగా–వాడు పుణ్యానికే మన జేబులు నింపుతున్నట్టు గులాములుగా నటిస్తూ సలాములు కొడుతూ దయ్యాల్లాగా తార్లాడుతుంటాం కాని ఇదేదుమ్మును వాని ఏర్‌కండీషన్ కళ్ళల్లోకి చిమ్మ గలుగుతే...."

"తమరు చిత్రంగ మాట్లాడుతారుసార్...." కనకయ్య అనేసి ఆలోచిస్తూ కిలిన్ కేసి చడిచాడు. కిలిన్ ఫ్లాట్‌ఫాం మీద ఎవరో అటిటు పచారు చేస్తున్నారు. వేడిమాంసం ఉడికి పోయేంతగా వేడి.

తను తెచ్చిన ఇనుప ముక్కలు కిందదించి నిలబడి అటిటు చూశాడు. ఫ్లాటుఫాం మూలకు బర్నర్ ఆనందరావు. కనకయ్యను రమ్మని సైగ చేశాడు. అక్కడ చల్లగా హాయిగా గాలివీస్తోంది.

ఆనందరావు కుడిచేయిసాచి" అగో అటుచూడు, ఆకని పించేనీలం గుట్ట–గుట్టపక్కన గోదావరి. ఆగోదావరి ఒడ్డున్నే మావూరు. మావూళ్ళే ఈకాలంలో ఎంత బావుంటుందని.... ఓహ్...." ఆనందరావు అదేదో లోకంలోని మనిషిగా చెప్పుక పోతున్నాడు.

కనకయ్య పెదిమలు నాక్కొని ఉప్పగా తగిలి ఊంచి తలగోక్కున్నాడు.

నీరసంగా సైరన్ కూసింది.

కనకయ్య మరేం మాట్లాడకుండానే వెనుదిరిగి గటగబా గేటుకేసి నడకసాగించాడు. .... .... ....

నీళ్ళపంపు దగ్గర సైకిల్ షెడ్లో అన్నం వాసన కూర వాసన నిండిపోయింది. గిలేటు టిపిన్లు బొకబొక లాడుతున్నాయి. ఆకలి ముఖాలవాళ్ళు కాళ్ళు బారజాపుకొని మరికొందరు కూర్చుండి గిన్నెలు ఎత్తిపట్టుకొని ఆబగా తింటున్నారు.

కనకయ్య గేటువేపు నిక్కినిక్కి చూస్తూన్నాడు. తన టిపినింకారాలేదు. కడుపులో రగులుతున్న రాక్షసి బొగ్గు లాంటి ఆకలి పైగా అన్నంవాసన కూరవాసన కమ్మగా....

దూరంగా కుంటుతూ నారాయణ టిపిన్ మోసుక రావడం కనిపించింది. కనకయ్య ఎదురెళ్ళాడు.

"ఢోకిలికే సిటయ్యింది ఇనపడలే

నారాయణ ఆమాట పట్టించుకోకుండా తండ్రి ముఖం లోకి ఆశగాచూస్తూ నిలుచున్నాడు....

"ఇయ్యల్ల జేబుల పైసలేమపో ..." కనకయ్య కసురుకున్నాడు.

నారాయణ ముఖం మాడ్చుకొని ఎడంకాలు ఎగేస్తూ వెళ్ళిపోయాడు.

మూలతిరిగేదాకా కనకయ్య చూస్తూ నిలబడి "కంట్రాక్టరు నాకొడుకు పోరడని సూడకుంట–ఏపనిబడ్తె అపని సేపిచ్చె ..." అనుకొని తను షెడ్డు దగ్గరికి వచ్చాడు.

ఒకపక్క నేలమీద అడ్డదిడ్డంగా నలుగురైదుగురు కూర్చుండిపడ్లు ఖిటకరిస్తూ తింటున్నారు. ఒకడెందరు గిన్నెఎత్తి ఎడం చేతిలో పెట్టుకొని గడుక తింటున్నాడు.

"ఏందిరో రాములు గడుక తింటన్నవ్...." పొట్టి భీమయ్య రాగెంటికలు ఎగదోసుకుంటూ అడిగాడు.

రాములు మాట్లాడలేదు.

"నాతిరికి రిన్నల్లగురవ్ముండాలెగని-గిప్పుడేదితింటేంది?" మొండయ్య కిసకిస నవ్వాడు.

"నువ్వు ఖాళీగానున్నట్టు" కనకయ్య ఆటెటో చూస్తూ అన్నాడు. రాములు అయినా మాట్లాడలేదు.

"గడుకకాదుర ఈకాలంల అంబలి దొరుకుదే గగనం ... వానికయిదుగు పిల్లలు...." మళ్ళీ కనకయ్యే అన్నాడు.

"ఇద్దరు లేక ముగ్గురు చాలు...." దూరంగాకూర్చున్న తుమ్మ మొద్దులాంటివాడు ఇకిలించాడు.

"కేటు దూప్లికేటన్నట్టు .... ... గమాట గరీబోనికే ." ఇంకో ఫిట్టరు ...

"దొంగిలరాజ్జెమని వసిపోరకికూడాఎరికె ...మరి గనాని కేం జేయాలో సెప్పుండ్లి సూత్తాం" రాములు గిన్నె నాకుతూ అన్నాడు ....

"మిషన్ చెడిపోతే ఏంజేత్తం?" ఫిట్టర్ ...

"రిపేర్‌చేత్తం .." అని ఒకడు "పెంటలబారెస్త"మని మరొకడు. "కొత్తది తెత్తం" అని మరొకడు తలా ఒక సమాధానం చెప్పారు.

"ఏదైనా చేయాలెగదా ! పిల్లిమెడల గంటగట్టేటోడు లేకనే .." కనకయ్య తనూ తింటూ

"ఎందుకుండరు ఉంటరు!" అన్నాడుఫిట్టర్ .... కొంచెమాగి తనే "ఎవరో కాదు మనమే ఎందుకుకాకూడదు .... " అన్నాడు....

అట్లగాలి రాజకీయాలవేపు మళ్ళింది. అటా తిడుతూ, పొగడుతూ, భోజనాలు ముగించి అందరు నేం మీదికి ఒరిగిపోయారు.

దవడలు చతికిపోయిన ముసలి కార్మికుడొకడు ఏదో వీధిభాగోతంలోని పాటెత్తుకున్నాడు. పళ్ళుకూడా లేవేమొ తొస్సి నోటినుండి ఆపాట కర్ణకఠోరంగా విన్పిస్తోంది.

"ఛత్తెరి అరిగిపోయిన మిషన్ తీర్గేఏందోపదం" పొట్టి భీమయ్య కసురుకున్నాడు.

ముసలివాడు మూతి ముడుచుకున్నాడు. అతనిముఖం మీద పేరిన దుమ్ము అసహ్యంగా అట్లాగేఉన్నది. కనకయ్య వంగి ముఖంచూసి "మామా ఇయ్యాల్ల టిఫిన్ రాలేవా ?" అడిగాడు.

ముసలివాడు మాటమాకస్తూ "గీపదం నా చిన్నతనంలోనైతే ఎంత బాగ పాడెటోన్ని. పాయెకాలం మారిపాయె" ఎండిన పెదిమలు నాక్కుంటూ ఏదో చెప్పపొగిండు.

"ఇయ్యాల్ల ఎన్నో తారీఖు" భీమయ్య

"ముప్పయి" కనకయ్య

" 9దన్ తారీఖు వదొద్దులు ... టిపిన్లన్నీ ఖాళీ చేసేస్తిమే" అన్నాడు కనకయ్య.

"వీనమ్మలకుక్కల్... " ముసలివాడు

"ధరలు తగ్గుతాయట పేపర్ల రాసిండ్లు" పడుచువాడు.

"తగ్గయిమరి – అంగలంతకూడి రాజ్జాలేలుతండ్లు –

చిన్నికథ

## అసలు రహస్యం

- ఎమ్.ఎస్.సత్యమిత్రి

ఆంధ్రదేశంలోకూడా అతి ముఖ్యమైన నగరాలన్నిటిలో కాబరేనృత్యాలు ప్రారంభంఅయ్యాయి. అంతకుముందే మద్యపాననిషేధం. తొలిపోయి "మందు" మారుమూల పల్లెల్లోకూడా బాహాటంగా లభిస్తున్నది. కళ్ళు తెరవని యువకుడి మొదలు కళ్లు మూస్తున్న ముసలివాడివరకూ అసంఖ్యాకులు వ్యసనాలకు బానిసలవుతున్నారు, దేశ ఆర్థిక వ్యవస్థ సంగతి అలావుంచి ప్రజలు నైతికంగా పతనం అయిపోతున్నారని ప్రభుత్వానికి రిపోర్టులు ముమ్మరంగా అందుతున్నాయి. నైతిక పతనానికి కారకులైన చీడపురుగుల్ని ఏరిపారవేసే కార్యక్రమంలో ఒక భాగంగా -

ఒకనాటి రాత్రి

ఒకానొక పట్టణంలోని కొండొక నక్షత్రాల హోటలుపై పోలీసువారు మెరపుదాడి జరిపారు

నగ్న (అర్ధనగ్నంగా) నృత్యాలు సాగిస్తున్న నర్తకీమణులు, వారి యజమాన్యులూ, "ఆనం"దం "గ్రోలు"తున్న రసిక శిఖామణులూ ఆత్మరక్షణార్థం తలవేపూ పరుగులు లంకించుకున్నారు. ఒక "సమర్థుడైన" పోలీసు కానిస్టేబిల్ "మిక్కిలి" శ్రమించి ఒక నర్తకీమణిని జబ్బపట్టుకుని లాక్కొచ్చి జీపులో పడేశాడు. యజమానీ, అతని బృందమూ వగైరా వగైరా పరారయ్యారు. దాడి విజయవంతం. ఫలితం నిరాశాజనకంగా వుందని పోలీస్ ఆఫీసర్ గారు విసుక్కున్నారు.

జీపు నడిరాత్రిమీద వీధులన్నీ వూరేగి తిన్నగా స్టేషన్ కివచ్చి ఆగింది.

కేసు [జన్మించినట్లైె] శ్రీకారం చుట్టబడింది.

ప్రశ్నల పిడుగులు కురవడం ప్రారంభించాయి.

"నీపేరు...? నీవూరు...? నీవయసు ?"

అబద్ధాలేఅయినా గబగబా సమాధానాలొస్తున్నాయి.

"నువ్వెందుకు యిలాంటి వెధవడాన్సులన్నీ చేస్తున్నావు ?"

"నేను వెధవడాన్సులు చెయ్యడంలేదుసార్"

లాఠీపడింది

"ఎదురు సమాధానం చెబుతావా యింకానూ చేసింది చాలక..."

"నిజం బాబోయ్"

"మరోసారి పడింది లాఠీ . మరోసారి"

"కొట్టకండి బాబోయ్, కావాలంటే తమరే చూడండి"

కాబరే డాన్సర్ నెత్తినున్న విగ్గూ, బ్రాసియర్లూ ఫాడదీసేసింది. డ్రాయరునుకూడా పీకెయ్యడానికి సిద్ధపడిపోయింది.

"స్టాప్-స్టాప్-స్టాప్ ది నాన్ సెన్స్ అండ్ గెటౌట్"

బ్రతుకుజీవుడా అనుకుని బక్కపలచని ఎర్రని కుర్రవెధవొకడు వొణుకుతూ పరుగు ప్రారంభించాడు. ★

---

దంచినదానికి బుక్కిందేకూలి. సెమటడుపనోడు మారాజు - బొక్క లిడుసుకున్నోడు బద్మాషి...." భీమయ్య ....

మళ్ళీరభస - ఒక గుండ్రటి మొఖంగల మజ్దూరు చేతులుతిప్పుతూతిట్టసాగిండు. కనకయ్య ముసలివాని ఈడ్చుకపోతున్న డొక్కనే చూస్తూకూర్చున్నాడు. ముసలివాడు తనకి పేవి పట్టనట్టు కూర్చుండి నీల్లపంపుదగ్గిర ఎంగిలి మెతుకుల కోసం కొట్లాడుకుంటున్న కుక్కలను తదేకంగాచూడసాగిండు.

మళ్లీ బద్ధకంగా సైరన్ కూసింది. కుక్కొకటి సైరన్ కేసి మోరెత్తి తను మొరగసాగింది.

అవులిస్తూ, గునుస్తూ కార్మికులంతా లేచారు

★ ★ ★

కనకయ్య లోవర్ ఖానాలోకిపోయేసరికి కమ్మరి కనకరాజు హమర్ మిషన్ కు జేరగిలబడి ఎడం చెస్పమీద చొల్లు కారుతుండగా గురక కొడుతున్నాడు.

"లెయే....లే....లే టిపిన్ కురాలేదా?" ఊపిలేపబోయాడు కరంటు షాక్ తగిలినట్టుగా ఉలిక్కిపడ్డాడు, ముసలికనకరాజు ఒళ్ళు పొయ్యిలోనుండి అప్పుడేతీసిన ఇనుపముక్కలా కాలుతోంది "బతుకవ్వ ." గొనిగి లేపాడు.

"నువ్వు గేటు పాటుదీసుకొని ఇంటికి బో ........" అన్నాడు.

కనకరాజు ఆయాసంగా లేచి నిలబడ తూలిపడిబోయి మిషన్నే పట్టుకున్నాడు - మరింక లాభంలేదని కనకయ్య ఇంజెనీరు ఆఫీసుకు తనే వెళ్ళాడు.

"బుజ్జీ .... పని ఎక్కువున్నదమ్మ .... సారీమమ్మీ.... అయామ్ నాటేబుల్ టూకమ్ .. ..... (నేనురాలేని పరిస్థితిలో ఉన్నాను.) మమ్మీకి ఫీవరొచ్చిందా? ఛ .... ఏడువొద్దు . .. మామూలు జ్వరమేగా? టూవన్ కుఫోన్ చేసి డాక్టర్ అంకుల్ కు చెప్పు . డోంటువర్రీ .... నువ్వేంబెంగపడకు. ఐ... ఐవిల్ కమ్ ..." ఇంజెనీరు ఫోనులో మాట్లాడుతున్నాడు....

"సార్ కనకరాజుకు బాగా జెరమొచ్చింది సార్ ...."

కనకయ్య....

"వస్తే ఏం జెయ్యాలె .... నామిసెస్‌కు నిన్నటినుండి జ్వరం. పసిపిల్ల బెదురుతోంది .... వర్కు ....ప్రొడక్షన్ జ్వరాలు, రోగాలు ప్రొడక్షన్‌కేమీ పట్టవు....పనిగావాల్సిందే" మళ్ళీ ఫోను .... "యస్‌సార్ పని జరుగుతూనే ఉన్నది సార్ .... యస్‌సార్" ఫోనుపోను ఇంజెనీరుగారి ముఖం మాడిపోయింది. పలుచటి కండరాలు ముఖంమీదఅసహ్యంగా కదులుతున్నాయి. "ఛీ ...ఛీ... డిసీజ్ మోస్టు వరస్టులైఫ్.... గెటవుట్ గెటవుట్" ఫోను పెట్టేసి అసహనంగా అరిచిండు.

కనకయ్య వెనుతిరిగే సరికి సైరన్ భయంకరంగా చావుకేకలా కూసింది....మిషన్లరొద తగ్గింది కార్మికులంతా పిడుగు పడ్డట్టు చెల్లాచెదురుగా పరుగెత్తుతున్నారు....

కనకయ్య ఏటూ తోచక తను లోవర్‌ఖానవేపు పరుగెత్తుడు. లోవర్‌ఖానాలో అప్పుడే కార్మికులంతా మూగిపోయారు. కనకయ్య కార్మికులనుతప్పించుకొని ముందు కెళ్ళాడు....కనకరాజు మిషన్‌ముందు శవంలాగా పడున్నాడు. అతని ఎడంకాలు పాదం తుక్కుతుక్కయిపోయి నెత్తురు చిమ్ముతోంది. హామర్ మిషన్ మేకను కొరికిన పులి నెత్తురంటిన మూతిలాగాఉన్నది.

"మిషన్లు మన నెత్తురు తాగుతాయి. వానికి డబ్బు సంపాయించి పెడ్తాయి" బక్కపలుచటి టెస్టర్ చంద్రం ముఖంమీద నెత్తురు పేరుకోగా ఉద్వేగంగా అంటున్నాడు.

ఇంజెనీరురొచ్చాడు. ఒకేఒక నిముషం మనిషిలాగా, మానవునికోసం మరొక మానవుని నెత్తురు పొంగినంత ఉద్వేగంగా చూశాడు. మరోనిముషంలోనే ఆ ఉద్వేగం మడిచిపెట్టుకపోయి "ఎందుకతన్ని చుట్టుమూగుతాం, రక్షణ పాటించాలని మేము నెత్తిన నోరుపెట్టుకొని చెప్పుతున్నాం... శ్రీనివాస్ డాక్టర్‌కు ఫోన్‌చెయ్యి... క్విక్...." అంటున్నాడు.

ముసలివాడు వ్యానులో తీసుకపోబడ్డాడు. మళ్ళీ యంత్రాలు తిరుగసాగినయ్.

టెస్టర్ తన సహజధోరిణిలో "రూపాయి కాయితాలు గారడీ చేస్తున్నాయి. రక్తం, చెమట, సఖం అన్నీ ఇక్కడ కాయితపు నోట్లకు మారకపు సరుకు...."

"ఏం చెయ్యమంటవయ్యా...." కనకయ్య వానికే కంఠంతో అడిగాడు.

"యజమానులు వాళ్ళ మొరుగుడు–వాళ్ళ క్రూరమైన, దురాశా పూరితమైనలాభాపేక్షలేని–మానవులు జంతువులుగా, లేదా సగం చచ్చిన వాళ్ళుగా, బానిసలుగా, బద్మాషులుగా కాకుండా బతుకాలనినేనంట.. "

"ఒక్కటీ అర్థమైచావదు." కనకయ్య....

"పని జేసేటోనికే మిల్లుమిషన్–దున్నేవానికే భూమి కావాలనినేనంట...."

కనకయ్య నెత్తిగోక్కున్నాడు. మనసంతా కలికలైపోయింది. ముసలివాడు వెళ్ళిన తరువాత మిషన్ నెత్తురు తుడువమన్నాడు ఇంజెనీరు.

మళ్ళీ అదే మిషన్‌మీద తను పనిచేస్తున్నాడు.

ఇనుపము నిప్పులో కరుగుతోంది. కొలిమి మడుంతోంది. హామర్ మిషన్ భయంకరంగా ఇనుపముక్కను గుద్దుతోంది. కనకయ్య శరీరంలోని నెత్తురు చెమటగా మారిపోతూనేఉన్నది....

★ ★ ★

కనకయ్య కాళ్ళీడుస్తూ ఫ్యాక్టరీనుండి బయటపడే సరికి వీధిలైట్లు వెలుగుతున్నాయి. ఖాలీటిపిన్ ఊపుకుంటూ నడుస్తున్నాడు. వీధిలో కుక్కలు ఆకలిగా మొరుగుతున్నాయి ఎవడో భీకరమైన గొంతుతో బూతుపాట పాడుతున్నాడు. గుడిసెలు ముడుచుక కూర్చున్న దయ్యాల్లాగున్నాయి. ఏసాటు లేకుండా ఒకస్త్రీ అర్ధనగ్నంగా స్నానం చేస్తోంది. గుడిసెల మీదినుండి మురికివాసన తంగేడు చెట్లమధ్య పంది గురుకూగురుకూమని మూలుగుతూపిల్లలకుపాలుకుడుపుతుంది.

కనకయ్య నడుస్తున్నాడు. అతని వొళ్ళంతా మంటలెత్తుతోంది. నరాలు మెలితిరిగిపోతున్నాయి. గుడిసె చేరుకోవడమే గగనమైపోయేట్టున్నది. ఏ ఆలోచనలేకుండా తల వంచుకొని నడుస్తున్న కనకయ్యముందు రెండు బూటుకాళ్ళు కనిపించాయి. ఉలిక్కిపడి తలెత్తిచూశాడు. ఎదురుగా కొత్త సేటు.

"మానంలేదు బంచత్....నాసంగతి నీకెరికేగదా! గుడిసె హరాజు చేపిస్త . రెన్నెల్లాయె వడ్డీలేదు అసలులేదు." సేఠ్ తిడుతున్నాడు.

కనకయ్యకు మాట్లాడాలంటె శక్తిలేదు. రెండు చేతులెత్తిదండం బెట్టాడు-

"దండమే పానగండం. గయ్యన్నేం నడువయి. రేపొద్దునత్త...." అప్పుడు కనకయ్యను మరేమన్నా లాభం లేదని సేఠ్ వెళ్ళిపోయాడు.

కనకయ్య అడుగుముందుకేశాడు. మూలమలుపు దగ్గర చింపిరి గుడ్డల, చింపిరి తలల స్త్రీలు పెద్దగా అరుస్తూ తిట్టుకుంటున్నారు. ఇంకొంచెం నడిచేసరికి చిన్నపిల్ల అతి హృదయ విదారంగా అన్నంకోసం అడుగుతోంది,

ఇవ్వన్ని తప్పించుకొని గుడిసె చేరుకునే సరికి–గుడిసె–ఎప్పుడోచచ్చి మురిగిపోయిన దున్నపోతులాగా నిశబ్దంగాఉన్నది. టిపిన్ కిందపడేసి వంగిగుడిసెలోకి చొరబడ్డాడు. కాసేపు గుడిసెలో ఏదీకనిపించలేదు. కుక్కిమంచంలో తర్వాత కొడుకు నారాయణ కనిపించాడు....నారాయణ మూలుగుతున్నాడు. రాధమ్మ మంచం దగ్గర కూర్చుంది. ఎటో చూస్తున్నది .. ఆమెపక్క దీపం కూరుకుతోంది....దీపం వెలుగులో ఆమె కళ్ళవెంట ఎప్పుడో నీళ్ళు కారినట్టుగా చారికలు మెరుస్తున్నాయి.నాగమల్లి అన్నకాళ్ళవేపుకూర్చున్నది.

"పోరని ఒళ్ళు పెనం తీర్గ కాలుతంది." రాధమ్మ....

"సావనీయ్...." కనకయ్య....

"వాడొక్కడెందుకు సావాలె–మమ్ములముగ్గుర్ని బొండిగలు పిసికిసంపి ఇంట్లనే పాతిపెట్టరాదు. నువ్వొక్కనివి తాగి తలకుబోసుకోవచ్చు. ఇంట్ల పిడికెడిత్తులులేవు. గింత జావన్న కాసిపోత్తామంటే" రాధమ్మ కంఠం అంతకంతకూ బరువెక్కి చివరకు ఆగింది....

కనకయ్యకు సర్రున కోపమొచ్చింది.. అది ఎవరిమీది కోపమో? వంగి రాధమ్మ వెన్నులో గుపుక్కున

గుద్దిండు. నాగమల్లి ఘొల్లుమన్నది....

కనకయ్య ఎట్లా వచ్చాడో అట్లాగే వెనుతిరిగాడు. తాగినోనిలాగా తూలుతూ నడువసాగాడు. గుడిసెలోనుండి ఒకటి రెండు సన్నగా ఏడుపులు విన్పిస్తున్నాయి. పెద్దపెద్ద అంగలేస్తూ గుడిసెలన్నీ దాటేశాడు.

అట్లా ఎంతదూరం నడిచాడో అతనికి ధ్యాసలేదు.... అతను నడక ఆపి నిలుచున్నాడు .. చల్లగాలి వీస్తోంది కాసేపు ఎటూపోతున్నాడో? ఎందుకు పోతున్నాడో అర్థం గాలేదు. అక్కడేఉన్న చెట్టుమొదట్లో కూలబడిపోయాడు. ఒళ్ళంతా నొప్పులు, కడుపులో ఆకలి....కళ్ళుమూస్తే.... కనకరాజు చితికిపోయిన పాదం.... నెత్తురంటిన మిషన్ ఎరుపెక్కిన బక్కపలుచటి టెస్టర్ ముఖం–సేఠ్‌బొత్త ఇంజనీరు లొట్టకళ్ళు–మిల్లు అటెండరు ఎగిరిపడుతున్న ఛాతీ ముసలివాని దుమ్ము నిండిన ఆకలి–ముఖం ఆకలితోనున్న కూతురు చిన్నారికళ్ళు–ఉబ్బిన కొడుకుపాదం, తిట్టుకుంటున్న స్త్రీలు, బిచ్చమెత్తుకుంటున్న పసిదానిగొంతు. . అన్నీ ఎదురుగా మనసంతా కోళ్ళు తవ్విన పెంట తీరుగై పోయింది.

వీటన్నిటిమధ్యా మబ్బుల్లో మెరుపులాగా రాంబాయమ్మ భారీకాయం కనిపించింది....దిగ్గునలేచి ఉత్సాహంగా ఎడంవేపు నడుకసాగించాడు....

దొరల బంగళాలు....చుట్టూప్రహరిగోడలు గోడల్లోపల జిగేలుమనే కరంటు దీపాలు....దీపాలవెలుగులో చడీచప్పుడు లేకుండా నిశబ్దంగాచెట్లు . చెట్లకు పూసిన రంగురంగుల పూలు . అన్నీ చలనంలేకుండాబొమ్మల్లానిశబ్దంగాఉన్నాయి. ఎత్తుగా పెరిగిన మామిడి, నారింజి, జామ చెట్లుకూడా మౌనంగా నిలుచున్నాయి. విశాలమైన సిమెంటురోడ్డుమీద ఉలాసా ఆలోచనలతో నడుస్తున్నాడు కనకయ్య.

ఇంతలోనే ఇంజెనీరుగారిల్లొచ్చింది. గేటుగుండా లోపలికి తొంగిచూశాడు.

ఇంటిముందు అయిదారుగురు నిలబడిఉన్నారు.... బట్టతల గోధుమరంగు, గద్దకళ్ళ, దొడ్డుపెదిమల అసిస్టెంటు ఇంజెనీరు మౌనంగా పచారు చేస్తున్నాడు . వరండాలో పనిపిల్ల దగ్గర పసిపిల్ల గింజుకుంటూ ఏడుస్తోంది. ఆ ఏడుపు బలహీనంగాఉన్నది. స్త్రీలు వరండాలోపల చేతులు నలుపుకుంటూ నిలబడ్డారు....

కనకయ్య గేటులోనుండి భయం భయంగా లోపలికి నడిచాడు.

"పోయింది...." అసిస్టెంటు ఇంజినీరు అన్నాడు.... కనకయ్య అడగకముందే "ఇంజెనీరుగారిభార్య " అన్నాడుతనే....

కనకయ్య అక్కడున్న వాళ్ళందరి ముఖాలల్లోకి చూశాడు....బొమ్మల్లాగా ఉన్నారు....ఇక్కడ ఏడుపులులేవు. పెడబొబ్బలులేవు. వీళ్ళకు దుఃఖం కన్నీళ్ళు లేవేమో అనుకున్నాడు.

"ఇక్కడ మనుషులు యంత్రాలోయ్...." అన్నాడు అసిస్టెంటు ఇంజెనీరు తలయెత్తిఎటోచూస్తూ....

అంతలోనే జీపు చప్పుడయ్యింది. ఇంజెనీరు జీపుదిగి కలలో నడిచివస్తున్న వ్యక్తిలాగా నడిచి వచ్చాడు. వరండాలో కుర్చీమీద కూర్చున్నాడు. అతని ముఖం పాలిపోయి–నెత్తురంతా ఇంకిపోయినట్లుగాఉన్నది ...తలవంచుకొని కూర్చున్నవాడల్లా పూనకం వచ్చినవానిలాగా టోపివిసిరేసి "మైవైఫ్ డెడ్ బికాసాఫ్ దిస్ క్రూయెల్ అండ్ అన్‌హ్యూమన్‌వర్క్స్ (నాభార్య క్రూరమైన, రాక్షసమైన పనికి బలై పోయింది.)" అన్నాడు. కంట్రోల్ తప్పిన మిషన్‌లాగా ఊగిపోతూ ఇంజెనీరు ఏడువసాగాడు.

కనకయ్య బయటకు నడిచాడు. ఇంజెనీరు ఏడుపు అంతకంతకూ పెద్దదై పోయి ఆ నిశబ్దమైన దొరల కాలనీలో మారుమోగుతున్నట్లనిపించింది.

కనకయ్య ఎవరో తరుముతున్నట్లుగా రాంబాయమ్మ ఇంటికేసి నడిచాడు .

మరో పదినిముషాల్లో....నెత్తురు కారుస్తున్నట్టుగా వెలుగుతున్న బల్బ వెలుతురులో వాలుకుర్చీలో తాటకిలాగా, నెత్తురురంగు పెదిమలలోపల పానుంచుకొని గుడగుడగా షరతులు విన్పిస్తోంది. కనకయ్య వధ్యశిలమీదికి పోబోయే గొర్రెపిల్లలా బుద్ధిగా తలవంచుకొని నిలుచున్నాడు....నూరు రూపాయల అప్పు కాయితంమీద కనకయ్య వేలిముద్ర వేశాడు. రాంబాయమ్మ జాగ్రత్తగా లెక్కపెట్టి 75 రూపాయలు చేతికిచ్చింది .పదవ తారీఖునాడు నూరురూపాయలివ్వాలి. మళ్ళీ అవసరముంటే బాకీ పూర్తిగా చెల్లించి అప్పు తీసుకోవాలి అంటేవందయిచ్చి75రూ॥తీసుకోవాలన్న మాట.

75 రూ॥ జేబులో పెట్టుకునేసరికి వెచ్చగా తాకినయి . మనసు ఉల్లాసవంతమైంది మెదడు కాళ్ళకు చెప్పింది. కాళ్ళు సారాదుకాణం వేపునడిచినయి....అతనికిప్పుడు మరింకేమి గుర్తురాలేదు ...

సారాదుకాణం సందడిగా ఉన్నది....గుడ్డివెలుతురులో చీకటి పేరుకపోయిన ముఖాలవాళ్ళు తచ్చాడుతున్నారు. తడబడుతున్నారు, గుడగుడలాడుతున్నారు గుండెలు బాదుకుంటున్నారు. తాగినవాడొకడు తూలుతూనే చేతులుచిత్రంగా తిప్పుతూ స్త్రీని అన్నిరకాలుగా వర్ణించి చెప్పి లొట్టలు వేస్తున్నాడు. చేపల ముసల్ది కేండ్రకిచ్చి ఉమ్మేసింది కిటికీ అవల కూర్చున్న మీసాలవాడు తిడుతూనే గ్లాసులు అందిస్తూ డబ్బులు తీసుకుంటున్నాడు....

వేయించిన మాంసం మొట్టీల వాసన–చేపలవాసన పుటాలకుకమ్మగా....

కనకయ్య మనసులో ఒక్కసారిగా "నారాయణ" కేకవిన్పించింది. ఇంజెనీరుఏడుపుభయంకరంగా.. కనకయ్య గ్లాసును అదిమి పట్టుకొని మీసాలవాడి ముందుపెట్టి "ఏక్‌సౌ (వందగ్రాములు)" అన్నాడు....అతని గొంతులో కసితొంగి చూసింది....

ముసలోడొకడు వదిగ్లాసులు బద్దలయినట్లుగా పగలబడి నవ్వాడు . ఆనవ్వులో హామర్ మిషన్ ధ్వని వినిపించింది కనకయ్యకు.

"సౌఅంటె బుక్క . పైసలులేవుర....నేనిత్తపట్టు...." అంటున్నాడు మిషన్ అటెండరు రాములు....

పందగ్రాముల సారా గొంతుదిగింది .... గొంతులో మంట మనసులోమంట ..కడుపులో పేగులుతెగిపోతున్నట్లు

ఏ·వీ·రెడ్డిశాస్త్రి

# వేట

అనగనగా ఒక అడవి. అడవిలో అక్కడక్కడా అరుదుగా ఒకటో రెండో పెద్దపులులు. కాని అడివినిండా దండిగా తిరుగుతున్నాయి దోపిడీ పులులు–ఫారెస్ట్ గార్డులు, దొంగ కంట్రాక్టర్లు, మాయ షావుకార్లు, యింకా, యింకా....ఇలాటి అడవిలో ఓవారగా, కొండ పక్కగా, దీనంగా కోయగూడెం, గూడెం అంతటా పెనుచీకటిలా విస్తరించుకొనివున్నాయి ఆకలి, అజ్ఞానం, భయం, చేతకానితనం.

దారిద్ర్యం తెచ్చిపెట్టిన యీతిబాధల్తో సతమతమైపోతున్న ఓకొండదొరకి ఓనాడు ఓపులి ఎదురైంది. ఏం తంటాలు పడ్డాడోగాని మొత్తానికి ఆపుల్ని చంపీగలిగేడు.

మెరుస్తున్న మచ్చల్తో నిగనిగలాడిపోతుంది పులి చర్మం. పులి చర్మాలకి బోలెడు గిరాకీవుందని తెల్సుకొండదొరకి. అయితే దాన్నమ్మడం లాకాయిలూకాయి వ్యవహారం కాదని కూడా తెల్సు అతగాడికి. బహిరంగంగా బజార్లలో అమ్మడానికి వీల్లేని వస్తువుల్లో ఇదొకటి. ఇలాటివాటిని అమ్మాలంటే కంట్రాక్టర్ కనకరాజులు, షావుకారు సర్వరాజులే గతి కొండవాళ్ళకి. కొండవాళ్ళని గుట్టుచప్పుడు కాకుండా గుటుక్కున మింగిపారేస్తున్న కొండచిలవల్లాంటివాళ్ళు యీ షావుకార్లు, కంట్రాక్టర్లు. ఈతకాయనిచ్చి యేజన్సీ సరుకుల్ని కొనేసి, ఆ సరుకుని పట్టికెళ్ళి పట్నాలంట పెను తాటికాయంత ఖరీదుకి అమ్మడం వీళ్ళకి వెన్నతో పెట్టిన విద్య. ఈ మహావ్యాపారయజ్ఞానికి సమిధల్లాగ ఎవరెవరికి ఏయే కప్పీలు యివ్వాలో వీళ్ళకి కంఠోపాఠం.

తనదగ్గరున్న పులిచర్మాన్ని కంట్రాక్టరు కనకరాజుకి అమ్మజూపాలని నిశ్చయించుకున్నాడు కొండదొర. ఇంకా పొద్దుపొడవక మునుపేలేచిపోయి, బుక్కెడు వెదురుబియ్యం జావతాగి, పులి చర్మాన్ని చుట్టగాచుట్టి చంకలో పెట్టుకొని కంట్రాక్టరు దగ్గరికి బయల్దేరేడు. బయల్దేరేడేగాని గుబులుతో గుండెలు గుబగుబ లాడుతూనేవున్నాయి. తోడేళ్ళ మాదిరి అడివంతా అలంగం తిరిగేస్తున్న ఏ ఫారెస్టుగార్డు కళ్ళపడిపోతానేమో అనేభయం, ఈభయంవల్ల మనుషుల్తిరిగే మామూలుదారి ఒదిలేసి, డొంకల్నీ, కొండల్నీపట్టి కాళ్ళనీడ్చుకొస్తున్నాడు. ఏ ఆకుగలగల్లాడినా, ఏకొమ్మ ఫెళఫెళా వొరిసినా, గాభరాపడిపోయి పిల్లిలా ఒదిగిపోతున్నాడు.

ఇంతలో గుట్టపక్కని చెట్టుమీంచి ఛెంగున గెంతిందో ఆకారం, ఆ ఆకారాన్నిచూస్తూనే నిలువునాకుప్పకూలిపోయాడు కొండదొర. ఆకల్తో అడివంతా తిరగ్గాతిరగ్గా ఓయెలకపిల్ల కళ్ళ బడితే, దానిమీదనే బుస్సుమని విరుచుకుపడ్డ చిట్లగొడ్డులా ఫారెస్టుగార్డు, భయంతో బిక్కచచ్చి నిల్చున్న కొండదొరమీద విరుచుకుపడ్డాడు.

"లంజికొడకా, పుల్ని సంపీసినావ్‌రా? పెద్దపుల్నే? హోరోరి తొత్తుకొడుకా, నిన్ను తిన్నగొట్టుకెళ్ళి ఉరిదిబెబ్బిక్కించేస్తేగాని, మీకొండ నాకొడుకుల్కి గీరతగ్గదురా, లంప్డీకె అడివి జంతువుల్ని సంపకూడదని తెల్దురా? పద–పదరా నంజకొడకా ఫారెస్టర్ కాడికి పదరా, ఆడునిన్ను వురి దిబ్బకి తోలేస్తే అప్పుడాగిపోతాయి యీ పులుల్ని సంపడాలు, సివ్వాల్ని సంపడాలున్ను అందాక్కుదరవ్‌ర మీకిరోగాలు" అని సివంగిలా చిందుల్తొక్కేశాడు ఫారెస్టుగార్డు.

తదుపరి కొండదొర ఫారెస్టుగార్డు పాదాలమీద పడిపోవడం, వాడిజోళ్ళు కాళ్ళునాకీడం, ఏడవడం, బతిమాల్డం యిత్యాది తంతులన్నీ సమిష్టిగానూ, ప్రత్యేకంగానూ జరిగేయి. చివరికెలాగో సమస్య పరిష్కారంవయింది. అవుతుందని యిద్దరికీ తెలుసు, ఒకడికి అంతాలాభంగానూ, మరొకడికి అంతా నష్టంగానూ. అయినా ప్రొసీజరు ప్రొసీజరే, బతిమాలుకోడాలు, బతిమాలించుకోడాలు, కసరడాలు, కసిరించుకోడాలు, తిట్టడాలు, తిట్టించుకోడాలు–యీ ఫార్మాలిటీస్ ప్రకారం నడవక తప్పదు వ్యవహారం, ఇవన్నీ అయిపోయేక ఆఖర్న కుదిరేది బేరాలు, ఒప్పందాలు.

పులి చర్మం ఫారెస్టుగార్డు చేతిలోకి మారింది, అక్కడితో అయిపోలేదు కథ. కేసులేకండా చెయ్యడానికి పులితోలొక్కటే ఎలాసరిపోతుంది? సరిపోదు కనక, ఒకటోరకం వేపతేనె కూడా తెచ్చి సమర్పించుకుంటానని కొండవాడు విన్నవించుకున్నాడు గార్డుకి. ఈతంతు ముగిసేక తూర్పు దిశగా వెళ్ళవలసిన కొండదొర మరి ముందుకు వెళ్ళవలసిన అవసరంలేక, వేతనతో వెనక్కి తిరిగిపోయి, కృంగిపోయిన సూర్యుడ్లా గూడెంవైపు బయల్దేరేడు.

అవతల ఫారెస్టుగార్డు లేడిరక్తం తాగిన పులిలా వుషారుగా గెంతుకుంటూ, తన క్వార్టర్స్‌వైపు నడుస్తున్నాడు. అయితే పరిగెడ్తూ పరిగెడ్తూ శత్రువ్వాసన తగలగానే ఆగిపోయిన అడివిజంతువులాగ సడన్‌గా ఆగిపోయాడు. ముఖంలోకి ఏదో కంగారువచ్చేసింది. ఫారెస్టర్ "గాడు" తనమకాం దగ్గిరికి వచ్చేవేళయింది. ఆతొత్తుకొడుక్కి ప్రతిదాన్లోనీ వోటా కావాలి. ఏళకాని ఏళప్పుడు మకాంకాడికి పారొచ్చి నానా సెండాలం సేసెస్తన్నాడు" అనిమనసులో అనుకున్నాడు ఫారెస్టుగార్డు, ఈమద్దినోనాడు వాడు క్వార్టర్స్ దగ్గిర కొచ్చీ టైమ్‌లో, ఫారెస్టుగార్డు తన "యిలాకా" అయిన ఓకొండ గుంట ఒళ్ళో తలపెట్టుకొని పేలు తీయించుకుంటున్నాడు, క్వార్టర్స్‌కి పక్కగా, రావిచెట్టు నీడలో, పిక్కలాంటి కొండ

---

ఒకటేమంట....మరోవంద–మరోవంద .... కనకయ్య తాగుతూనే ఉన్నాడు....మంట చల్లారగలదని సారా పోస్తున్నా కొద్ది మంటరగులుతూనేఉన్నది .. కాని తగ్గడంలేదు....

సరిగ్గా అదేసమయంలో చంద్రం మండుతున్న కళ్ళు నులుముకొని పుస్తకంమూసి పక్కన పెట్టేసి బయట కొచ్చాడు....చంద్రుడు నెత్తురముద్దలాగ ఉదయిస్తున్నాడు "ఈరగిలే ప్రపంచాన్ని మానవులు ఏవిధంగా మలుచుకుంటారో?" అనుకుంటూ కనకరాజు కోసం హాస్పిటల్‌కేసి నడుస్తున్నాడు.... ★

వివరణలు :

1. బీళ్లు–మైదానంలో 2. సీటీ–ఈల, సైరన్ 3. పరువ–తక్కువ 4. మస్తరు–హాజరు, లోపర్‌ఖానా–లూబ్రికేషన్ షాపు 5. ఫాయిదా–లాభం 6. ఉమర్‌కమ్–తక్కువవయసు 7. కూరాకు–తిండి 8. నల్లగుర్రం–సారా

Source: A.P. Press Academy Website

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/